క్లుప్తంగా

7న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

శ్రీకాకుళం కల్చరల్: ఈనెల ఏడో తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు నుంచి పదేళ్లలోపు చిన్నారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. మరిన్ని వివరాలకు 9441072762 నంబరును సంప్రదించాలి.

కుంగిపోతున్న సీసీ రోడ్డు!


కుంగిపోతున్న రోడ్డు

అరసవల్లి: అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీ–లక్ష్మీ నగర్ కాలనీ ప్రధాన రహదారి కూడలి వద్ద సీసీ రోడ్డు కాలువ నీటి ప్రవాహం కారణంగా కుంగిపోతోంది. వాహనదారులు అటువైపుగా వచ్చి ఇదే కూడలిలో వాహనాలను టర్నింగ్ చేస్తుంటారు. అయితే సీసీ రోడ్డు కుంగిపోతే కచ్చితంగా ప్రమాదాలు జరిగే అవకాశముంది. మున్సిపల్ అధికారులు తగు చర్యలు చేపట్టి కాలువ గట్టును పటిష్టంగా ఏర్పాటు చేస్తే రహదారి కుంగిపోకుండా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక గుజరాతిపేటలో ఉత్తరాంధ్రా తిరుమల కొండగా పేరుపొందిన నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరుని ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా స్వామి దర్శనాల కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక అష్టోత్తర శతనామాలతో పూజలు, ప్రత్యేక దర్శనాలు, ఉచిత దర్శనాల భక్తులతో ఆలయం రద్దీగా ఉంది. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించి, పూజలు నిర్వహించారు. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

తులసిమాల అలంకరణలో వేంకటేశ్వరులు


తులసిమాల అలంకరణలో వేంకటేశ్వరస్వామి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిన్న బజారులో వేంచేసిన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామివారిని తులసి, పూల మాలలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు.

వెంకన్న సేవలో శ్రీకాకుళం మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: తిరుమలలో కొలువైన ఏడు కొండల స్వామి సేవలో శ్రీకాకుళానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. ఏడురోజుల పాటు సేవకు వెళ్లి వరహాల స్వామి ఆలయం వద్ద అన్నదానం క్యూలైన్ల సేవా, రంగమాయ ఆలయం వద్ద, గోసేవ బృందావనంలో పూలనుకోసి మాలలు కట్టే సేవ, అక్కడికి దగ్గరలోఉన్న ఆలయాలకు మాలలు కట్టే సేవలు నిర్వహించినట్లు ఆనెం రమణ గ్రూపు సభ్యులు స్వాతి, లక్ష్మీలు తెలిపారు. చివరి రోజున గర్భగుడి వద్ద క్యూలైన్‌లో సేవ చేసిన భాగ్యం కలిగిందని తెలిపారు. ఈ సేవలో బి.స్వాతి, వి.కృష్ణవేణి, బి.లక్ష్మీ, శివ ప్రభ, పి.జ్యోతి, ఇందు, చంద్రకళ, సీహెచ్ లక్ష్మి పాల్గొన్నారు.

కృత్రిమ మేధకు ప్రాధాన్యం

ఎచ్చెర్ల క్యాంపస్: భవిష్యత్తులో కృత్రిమ మేధకు ప్రాధాన్యత పెరుగుతోందని విట్ సీఎస్ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం జయప్రకాష్ అన్నారు. ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులకు ప్రస్తుతం సాంకేతిక ప్రగతిలో కృత్రిమ మేధ అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. పరిశ్రమల్లో విస్తృతంగా కృత్రిమ మేధ వినియోగిస్తున్నారన్నారు. పరిశ్రమల్లో మానవ వనరుల వినియోగం భవిష్యత్తులో తగ్గుతుందన్నారు. వేగంగా పని జరగటం, ఎక్కువ పని గంటలు నిర్వహణ ఉంటుందన్నారు. నిర్వహణ ఖర్చు తగ్గటం వల్ల వస్తుల విలువ సైతం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌సీవీ రమణ మూర్తినాయుడు పాల్గొన్నారు.

సేవలపై ఆరా


రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీన

జి.సిగడాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీన శనివారం పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం, పంచాయతీలో పలు విధుల నిర్వహణపై ఆరా తీశారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ నిశ్చల, డీటీ నిర్మల, ఈసీ గేదెల పురుషోత్తంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళంపై వైఎస్సార్‌ది చెరగని ముద్ర

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్


రణస్థలం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తదితరులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శ్రీకాకుళం జిల్లాపై చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, మనసుతో పాలన చేసిన ఆ మహానాయకుడికి జిల్లా ప్రజలు జన్మ జన్మలు రుణపడి ఉంటారని అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం ఏడురోడ్ల కూడలి వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. వంశధార ప్రాజెక్టు, ఆఫ్‌షోర్ రిజర్వాయర్, రిమ్స్, అంబేడ్కర్ యూనివర్సిటీ, కరకట్టలు ఇలా ఎన్నో విశిష్టమైన పనులు వైఎస్ హయాంలో జరిగినవేనని గుర్తు చేసుకున్నారు. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని ఎల్లప్పుడూ కోరుకునే వ్యక్తి వైఎస్సార్ అని, ఆయన మరణంతో వందలాది మంది గుండె పగిలి ప్రాణాలొదిలారని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ నాయకులు ఎం.వి.పద్మావతి, అందవరపు సూరిబాబు, శిమ్మ రాజశేఖర్, ధానేటి శ్రీధర్, పొన్నాడ రుషి, రౌతు శంకరరావు, చల్లా అలివేలు మంగ, ఎం.వి.స్వరూప్, ఎన్ని ధనుంజయరావు, సుగుణా రెడ్డి, గుంట జ్యోతి, డి.ఎస్.కె.ప్రసాద్, రత్నాల నర్సింహమూర్తి, మహ్మద్ సిరాజుద్దీన్, ఎం.ఎ.బేగ్, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, పైడి చందు, బెండి శ్రీను, కోటిపల్లి శ్రీనివాసరావు, తేజ, టి.కామేశ్వరి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన రాజన్న

గార: పేద ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శనివారం పీస గోపి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖరరెడ్డి 108 వ్యవస్థను నెలకొల్పి ఆదర్శవంతుడుగా నిలబడ్డారన్నారు. గ్రామాల చెంతకు వైద్యం అందించేందుకు 104 వాహనం అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృధ్వీరాజ్, అందవరపు బాలకృష్ణమూర్తి, యాళ్ల నారాయణమూర్తి, చింతల గడ్డెయ్య, కెప్టెన్ ఎర్రన్న, శిమ్మ ధర్మరాజు, ఊట అప్పలనాయుడు, కోట రామారావు పాల్గొన్నారు.

మహానేత సేవలు చిరస్మరణీయం

రణస్థలం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు వైఎస్సార్ అని తెలిపారు. పేదల ఆరోగ్య సంక్షేమం కోసం ఆరోగ్య 108 వాహనాలు, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజ్‌రియింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలు తీసుకువచ్చారని తెలిపారు. ఆపర భగీరథుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, జగ్గురోతు తవిటినాయుడు, కరిమజ్జి భాస్కరరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, తదితరులు ఉన్నారు.

మరువాడలో..

మరువాడ గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నివాళులర్పించారు. సర్పంచ్ జక్కంపూడి అచ్చిరాజు, నాయకులు జక్కంపూడి గురువులు, పొలంతవుడు, బోడిశెట్టి బుజ్జి, తిరుమరెడ్డి నాగేశ్వరరావు, పోలం రామకృష్ణ, దువ్వాన రాము, ఎత్తుల శ్రీను పాల్గొన్నారు.

108 ఉద్యోగుల రక్తదానం

రణస్థలం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ 108 ఎంప్లాయిస్ అసోసియేషన్(వైఎస్సార్‌టీయూసీ) ఉద్యోగులు 20 మంది న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పట్నాన సూర్యనారాయణ శనివారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు అల్లాడ సూర్యనారాయణ సూచనల మేరకు జనరల్ సెక్రటరీ సీహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌పై ఉన్న అభిమానంతో స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్‌టీయూసీ సభ్యులు సతీష్, రాజు, శివాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల వ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కుశాలపురం బైపాస్ కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ మొదలవలస చిరంజీవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోటపాలెం, కుప్పిలి, పొన్నాడ గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్ బాబా, పార్టీ మండల అధ్యక్షులు ముద్దాడ శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్‌రావు, మండల సచివాలయ కన్వీనర్ మూగి శ్రీరాములు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో..

లావేరు: మండలంలోని పలు గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. వెంకటాపురంలో లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, సర్పంచ్ బొంతు అరుణ ఎల్లంనాయుడు, అదపాక గ్రామంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, లావేరులో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. లావేరులోని ఎస్సీ కాలనీలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వృద్ధులు, వితంతువులకు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యకర్త అప్పన్న దుప్పట్లు పంపిణీ చేశారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

జి.సిగడాం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. మండలంలోని సర్వేశ్వరపురం కూడలి వద్ద వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శనివారం నివాళులర్పించారు. సర్పంచ్‌లు చందక సతీష్, కుమరాపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు పాల్గొన్నారు.


రణస్థలం: మరువాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


జి.సిగడాం: సర్వేశ్వరపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రణస్థలం: శ్రీకాకుళంలో రక్తదానం చేస్తున్న 108 ఉద్యోగులు


గారలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ రఘురామ్ తదితరులు


ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం బైపాస్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ చిరంజీవి, నాయకులు


ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


లావేరు: లావేరు ఎస్సీ కాలనీలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానికులు


లావేరు: వెంకటాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు చిన్నారావు, నాయకులు


లావేరు: అదపాకలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు అప్పలనాయుడు


ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు


ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న రవికుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: వ్యవసాయంలో మార్పులు చేయాలని ఏపీ వ్యవసాయ అధ్యాపకుల సమన్వయ కర్త డి.రవికుమార్ అన్నారు. సంతసీతారంపురం గ్రామంలోని సైక్ వ్యవసాయ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతుల శిక్షణలో భాగంగా శనివారం పాల్గొని మాట్లాడారు. భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూరగాయలు, ఉద్యానవన పంటలు, ఇతర వాణిజ్య పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవామృతం, బీజామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి పద్ధతులు అమలు చేయాలన్నారు. పంటలు దిగుబడి పెరుగుదల, యాజమాన్య ఖర్చులు తగ్గుదల వల్ల మాత్రమే రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.మోష పాల్గొన్నారు.

రిమ్స్ అన్నపూర్ణకు రూ.25 వేల విరాళం


విరాళం చెక్కు అందజేస్తున్న వరం కుటుంబసభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో సత్యసాయి అన్నపూర్ణ సేవా సంఘం చేస్తున్న సేవలకు వరం చారిటబుల్ ట్రస్టు రూ. 25 వేలు విరాళం ప్రకటించింది. ఈ మొత్తాన్ని మేజింగ్ ట్రస్టీ అందవరపు ప్రసాద్, సంతోష్, పైడి శెట్టి జయంతిలు తమ తండ్రి అందవరపు వరాహ నరసింహం(వరం) జ్ఞాపకార్థం అన్నపూర్ణ పథకం అధ్యక్షుడు గంగుల రమణబాబుకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. రిమ్స్‌లో నిర్వహిస్తున్న ఈ పథకం స్థాపనకు తమ తండ్రి వరం చేసిన కృషిని గుర్తుచేశారు. నిరంతరం రోగుల సహాయకులు 500 మందికి అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర రామచంద్రరావు, ఆరసవెల్లి సూర్యనారాయణ దేవస్థానం పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, బోయిన గోవిందరాజులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


పాతపొన్నాడ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ

ఎచ్చెర్ల క్యాంపస్: అంగన్‌వాడీ కేంద్రాల సేవలు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బొడ్డేపల్లి శాంతిశ్రీ అన్నారు. పాతపొన్నాడ, తోటపాలెం గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాలను శనివారం సందర్శించారు. స్టాక్ రిజిస్టార్, ప్రీ స్కూల్, గర్భిణులు, బాలింతల వివరాలు పరిశీలించారు. ఈ నెల పోషణ మసోత్సవం నిర్వహించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పౌష్టికాహారంపై ప్రచారం నిర్వహించాలన్నారు. అర్హులకు వైఎస్సార్ పోషణ కిట్లు అందించాలన్నారు. సీడీపీఓ పాపినాయుడు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ అరుణకుమారి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాంలోని మధుకాన్ గ్రానైట్ క్వారీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. క్వారీ వద్ద కార్మికులతో కలిసి శనివారం నిరసన తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న రెండేళ్ల బోనస్ చెల్లించాలని, పీఎఫ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు కృష్ణారావు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు


బహుమతులతో విద్యార్థులు, బ్యాంకు ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ శ్రీకాకుళం రీజియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం రాత్రి ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రీజనల్ సెక్రటరీ కేసీహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. అమరావతి సర్కిల్‌కు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఫెడరేషన్‌లో మంచి గుర్తింపు ఉందన్నారు. అమరావతి సర్కిల్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌కి ఫెడరేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రీజనల్ మేనేజర్ టీఆర్ఎం రాజు తదితులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


చినకొత్తకోటలో తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ మంచినీటి కుళాయిలు వేస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదకొత్తకోటలో రూ.28.80 లక్షలు, చినకొత్తకోటలో రూ.19.50 లక్షలు, కొండకుంకాంలో రూ.26.70 లక్షలతో ఏర్పాటు చేసిన కుళాయిలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సురక్షితమైన మంచినీటిని ప్రతీ ఇంటికి అందించిందం కోసమే ప్రభుత్వం ఇంటింటికీ కుళాయిలు వేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె సురేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, మండల ఏఈ శివబాబు, పీఆర్ మండల జేఈ అప్పన్న, ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, కొత్తకోట సర్పంచ్ శాంతాటి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు దొండపాటి శివ, కొత్తకోట మాజీ ఎంపీటీసీ గుమ్మడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్ల పరిశీలన


మెట్టపేట లేఅవుట్‌ను పరిశీలిస్తున్న గ్రామ కార్యదర్శులు బృందం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని జరజాం, దోమాం, మెట్టపేట గ్రామాల్లోని లేఅవుట్లను పంచాయతీ కార్యదర్శుల శనివారం పరిశీలించారు. ఎచ్చెర్ల సాంకేతిక శిక్షణ కేంద్రంలో ఆరు రోజుల శిక్షణలో భాగంగా ఐదో రోజు క్షేత్రస్థాయిలో పర్యటించారు. వ్యవసాయ భూమి వాణిజ్య భూమిగా మార్పు, 33 అడుగుల రోడ్డు, 10 శాతం రిజర్వ్ స్థలం, ప్రభుత్వ భూములు, ఇతర డీపట్టాభూములు వంటివి ఉంటే విడిచి పెట్టాలనే అంశాలు తెలుసుకున్నారు. లేఅవుట్ నిబంధనలు, భవిష్యత్తులో అనుమతుల మంజూరులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాత్ర తదితర అంశాలను జిల్లా ట్రైనింగ్ సెంటర్ పీఓ కిశోర్‌కుమార్, రీసోర్స్ పర్సన్లు జ్యోతి శ్రీనివాస్, సాయి వివరించారు.

వ్యాయామంతో మానసిక ఆరోగ్యం


గౌరీశంకర్‌కు రూ.50 వేల నగదు అందజేస్తున్న డాక్టర్ దానేటి శ్రీధర్

శ్రీకాకుళం న్యూకాలనీ: వ్యాయామంతోనే శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. శ్రీకాకుళం వేదికగా ఈనెల 24వ తేదీన రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా ఓపెన్ బాడీబిల్డింగ్ చాంపియన్‌షిప్–2023 పోటీలు నిర్వహిస్తున్న నిర్వహణ కమిటీకి రూ.50 వేల నగదును నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్లెక్స్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలో మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమకు సహకరించిన డాక్టర్‌కు గౌరీశంకర్, నిర్వహణ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు బలగ ప్రసాద్, ధనాల చిట్టిబాబు, గణేష్, బాక్సర్ ఈశ్వర్, తుపాకుల రాజు ఉన్నారు.